


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 06-02-2024 సంపుటి : 06 సంచిక : 148 పేజీలు : 8 వెల : రూ 3-00

# జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలుప్రారంభం**

**శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు**

విజయవాడ, ఫిబ్రవరి 5 ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. శాసనమండలి, శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పని చేస్తోందని అన్నారు. 'బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలు లబ్ధి పొందాయి. పేదరిక 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది. విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. మన బడి, నాడు – నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు తెచ్చాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఇందు కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం. అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది.జగనన్నవిద్యా కానుక కోసం ఇప్పటివరకూ రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52925 ట్యాబ్స్ పంపిణీ చేశాం. వచ్చే ఏడాది జూన్ 1 నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం ప్రవేశపెడతాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా బోధన ఉంటుంది.' అని గవర్నర్ తెలిపారు.'రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 1,142 పీహెచ్సీలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశాం. నాడు – నేడు ద్వారా ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకూ 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. ఇప్పటివరకూ1.3 కోట్లగ్రామీణరోగులకు ఇంటి వద్దే సేవలం దించాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నాం.' అని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అలాగే, **(మిగతా 7లో )**

# మళ్లీ అధికారం మాదే ...

**హ్యాట్రిక్ కొట్టడం ఖాయం**

**కాంగ్రెసను చూస్తే జాలేస్తుంది**

**లోక్‌సభలో ప్రధాని వ్యాఖ్యలు**

ఢిల్లీ, లోక్‌సభ సాక్షిగా కాంగ్రెస్‌ను, రాహుల్ గాంధీని టార్గెట్ చేసి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు దేశ ప్రధాని నరేంద్ర మోదీ. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు కాంగ్రెస్సే కారణమని..వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ కేవలం ఒక్కరి కోసమే ఆ పార్టీ పాకులాడుతోందని.. పదేళ్ల కకాలంలో ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారాయన. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ.. 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం. సభకు సెంగోల్ తీసుకొచ్చే కొత్త సాంప్రదాయాన్ని ప్రారంభించాం. పార్లమెంట్ ఔన్నత్యానికి సెంగోల్ జోడించాం. విపక్షాలు కూడా చాలా కాలం అదే స్థానం



లో ఉంచాలని తీర్మానించుకున్నాయి. అందుకు సభకు నా ధన్యవాదాలు. బీజేపీ పై పోటీ చేయడానికి విపక్షాలు భయపడుతున్నాయి. కొంత మంది పోటీ చేసే స్థానాలు మార్చుకుంటున్నారు. ఈసారి కొందరు రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నారు. మీ ఆలోచనా తీరును దేశం గమనిస్తోంది. విపక్షాల ఈ దుస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణం... పదేళ్లు విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మారలేదు. తోటి విపక్షాలను కాంగ్రెస్ ఎదగనివ్వడం లేదు. కాంగ్రెస్ నేతలు కొందరు **(మిగతా 7లో )**

# 8 వరకు అసెంబ్లీ సమావేశాలు



విజయవాడ, ఫిబ్రవరి 5 ఏపీ అసెంబ్లీలో సోమవారం గవర్నర్ ప్రసంగం అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించారు. ఇందులో ఈ నెల 8 వరకూ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 7న (బుధవారం) బడ్జెట్ ప్రవేశపెట్టి.. చివరి రోజు బడ్జెట్ పై చర్చ, పలు బిల్లులను సభలో ప్రవేశ పెట్టనున్నారు. మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరపనున్నారు. అటు, గవర్నర్ తో ప్రభుత్వం అన్ని అబద్ధాలు చెప్పించిందని ఆరోపిస్తూ.. టీడీపీ సభ్యులు బీఏసీ సమావేశాన్ని బహిష్కరించారు. అంతకు ముందు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు.టీడీపీ వాకౌట్ఏపీ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు. అబద్ధాలు వినలేకపోతున్నామంటూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభను బహిష్కరించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా పలు అంశాలపై అభ్యంతరాలు లేవనెత్తారు. జగనన్న విద్యా దీవెన కింద పూర్తి రీయింబర్స్ మెంట్ ఇచ్చామని గవర్నర్ తెలపగా.. అంతా అబద్ధం అంటూ నినాదాలు చేశారు. 'మెగా డీఎస్సీ.. దగా డీఎస్సీ' అని, రైతులను ప్రభుత్వం మోసం చేసిందని, అంగన్వాడీలకు అన్యాయం చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అసెంబ్లీని బహిష్కరించిన టీడీపీ సభ్యులు అసెంబ్లీ లాబీల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కాంగ్రెస్ దుష్పరిపాలనకు ఏపీ పెద్ద బాధిత రాష్ట్రం: పార్లమెంట్‌లో విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ఉద్దేశం ఏనాడూ లేదని.. ఇప్పుడు దాన్నొక ఒక ఎన్నికల అంశంగా మార్చాలని చూస్తోందని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు.రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భంగా.. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఎండగట్టారాయన."కాంగ్రెస్ పార్టీ ఏపీకి విలన్. ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభలో కచ్చితంగా చెప్పారు. కానీ, అది కంటి తుడుపు హామీ అయ్యింది. ఏపీపై కాంగ్రెస్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఎందుకు పెట్టలేదు.. ఎందుకు ఆ అంశాన్ని విస్మరించారు. విభజన చట్టంలో ప్రత్యేక హోదా చేర్చడంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యింది. హోదాను చట్టంలో చేర్చడం కాంగ్రెస్‌కు చేతగాక ఇప్పుడు మమ్మల్ని ఎందుకు నిందిస్తున్నారు?.... కాంగ్రెస్ పార్టీకి ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చే ఉద్దేశమే లేదు. ఇప్పుడు దీన్ని ఒక ఎన్నికల అంశంగా మార్చాలని చూస్తున్నారు. ఏపీ ఇన్చార్జి మాణిక్కం ఠాగూర్ అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కేంద్రాన్ని అనేక సందర్భాల్లో కోరారు అని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు.ఏపీ ప్రజల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ గౌరవించలేదు. 2004లో తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టింది. పదేళ్ల తర్వాత చిట్టచివరిలో అశాస్త్రీయం గా రాష్ట్రాన్ని విభజించారు . ఎన్నికల




నోటిఫికేషన్‌కు పది రోజుల ముందు రాష్ట్రాన్ని విభజించారు. ఎన్నికలలో లాభం పొందాలని ఉద్దేశంతోనే ఇలా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఖర్చు ఎన్నికల అవకాశవాదంతో వ్యవహరించింది. అందుకే.. కాంగ్రెస్ పార్టీ ఏపీకి విలన్. అసలు ఏపీ విభజనపై కాంగ్రెస్ పార్టీలోని ఏకాభిప్రాయం లేదు. ఏకాభిప్రాయం తీసుకురాలేకపోయినందుకు కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. కుటుంబ వ్యవహారంలో తల దూర్చడం కాంగ్రెస్ డర్టీ పాలిటిక్స్‌కు ఉదాహరణ. తెలంగాణలో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది.

# ఆంధ్రలో ఒకసారి దేశంలో మరొకసారి



భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కర్నూలు రూరల్ మండలం స్టాంటాన్ పురం గ్రామంలో కో కన్వీనర్ వేల్పులగోపాల్ పాల్గొనీ మాట్లాడుతూ ఆంధ్రలో ఒకసారి దేశంలో మరొకసారి అనే నినాదంతో ప్రతి గ్రామంలో ఇంటి ఇంటి కి ప్రచారం నిర్వించి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 రకాల చేతివృత్తుల పనులకు అప్లై చేసుకుని మీ ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొని ముందుకు నడిచే విధంగా మీరందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలి మహిళలు ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క అర్హులైన ప్రతి ఒక్క మహిళ ఉచిత గ్యాస్ కనెక్షన్ ను పొందవ వలసిందిగా కోరుతున్నా మన్నారు కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న మన భారత ప్రధాని శ్రీనరేంద్ర మోడీ మన భారతదేశానికి చేసినటువంటి కృషిని వివరిస్తూ వారి యొక్క కాలమాన పట్టికను పతకాల యెక్క కరపత్రలను గ్రామంలో అందజేసిన ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కోశాధికారి మహేంద్ర రాజేష్ కిరణ్ నాగభూషణ్ రెడ్డి అదామ్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు కార్మికుల కష్టం పంచుకున్న రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర జార్ఖండ్‌లో కొనసాగుతోంది. రామ్‌ఘఢ్ జిల్లాలో 200 కిలోల బొగ్గుతో సైకిల్ తొక్కుతున్న కార్మికుడికి రాహుల్ చేయూత ఇచ్చారు. కొద్దిసేపు అతడి సైకిల్‌ను తొక్కి కార్మికుడి భారాన్ని పంచుకున్నారు.తన జోడో న్యాయ్ యాత్ర రాంచీకి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ దారిలో 200 నుంచి 250 కిలోల బరువు కలిగిన బొగ్గుతో కార్మికులు సైకిళ్లపై వెళుతుండటాన్ని రాహుల్ గమనించి వాహనం నుంచి దిగి కొద్దిసేపు వారితో ముచ్చటించారు. బొగ్గుతో కూడిన సైకిల్‌ను రాహుల్ నడుపుతున్న ఫొటోలను కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా షేర్ చేసింది.ఆ కార్మికుడు రోజుకు 30–40 కిలోమీటర్లు నడుస్తూ కష్టపడుతున్నా అతడి ఆదాయం చాలా తక్కువగా ఉందని పార్టీ పేర్కొంది. భారత్ నిర్మాణానికి పాటుపడుతున్న ఈ కార్మికులకు వారు పడుతున్న కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని, వారికి న్యాయం జరగాలని ఈ యాత్ర ఉద్దేశం



ఇదేనని కాంగ్రెస్ తెలిపింది. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారి స్వరం విని వారికి న్యాయం చేయడమే యాత్ర లక్ష్యమని ఆ పోస్ట్‌లో పార్టీ రాసుకొచ్చింది.

# సీఎం జగన్‌కు శారదాపీఠం వార్షికోత్సవాల ఆహ్వానం

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలిశారుఈ నెల 15 నుంచి 19 వరకు జరిగే శారదాపీఠం వార్షికోత్సవాలకు హాజరు కావాలని సీఎం జగన్‌కు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు రాజశ్యామల అమ్మవారి ప్రసాదాలను స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ అందజేశారు.



# సుజనా చౌదరి దారెటు



విజయవాడ, ఫిబ్రవరి 5, చంద్రబాబుకు అత్యంత సన్నిహితుల్లో సుజనా చౌదరి ఒకరు. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు. రాజ్యసభ పదవి ఇచ్చి.. కేంద్రమంత్రిగా కూడా అవకాశం ఇచ్చారు. అటువంటి సుజనా చౌదరి ఎన్నికల తరువాత బిజెపిలో చేరారు. చంద్రబాబు దగ్గరుండి బిజెపిలోకి పంపించారని కామెంట్ ఇప్పటికీ ఉంది. బిజెపిని తెలుగుదేశం పార్టీకి దగ్గర చేయాలని గత ఐదు సంవత్సరాలుగా సుజనా చౌదరి ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే ఆ ప్రయత్నాలేవీ పెద్దగా ఫలించలేదు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో బిజెపి కూడా ఒక నిర్ణయానికి రావాల్సిన పరిస్థితి వచ్చింది.అయితే బిజెపి అనుకూల నిర్ణయం తీసుకుంటే ఒకలా..వ్యతిరేక నిర్ణయం తీసుకుంటే మరోలా.. సుజనా చౌదరి డిసైడ్ అవుతారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ పొత్తుకు బిజెపి అంగీకరిస్తే ఆ పార్టీ అభ్యర్థిగా..లేకుంటే తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా లోక్ సభకు పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది.ప్రస్తుతం గుంటూరు, విజయవాడ లోక్ సభ స్థానాలు తెలుగుదేశం పార్టీకి అనుకూలమైనవి. గత రెండు ఎన్నికల్లో ఈ రెండు సీట్లను టిడిపి సాధిస్తూ వచ్చింది. జగన్

# సంపాదకీయం

ఆదివారం 04-02-2024

## పౌర చట్టమే పరిష్కారం

మోడీ హయాంలో ఎవరూ సాధించలేం అనుకున్నవి సాధించారు. కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు అవుతుందని ఎవరూ అనుకోలేదు. ట్రిపుల్ తలాక్ రద్దును ఎవరూ ఊహించలేదు. రామమందిరం సఫలీకృతం అవుతుందని ఎవరూ ఊహించలేదు. ఈ దేశంలో ఇవి జరగవు అన్న నిరాశలో ఉన్న జనానికి మోడీ నేను ఉన్నానని సాధించి నిరూపించారు. చట్టసభల్లో 3వ వంతు రిజర్వేషన్లను కూడా మోడీ సాధించారు.మరి ఇన్ని సాధించిన మోడీకి ఇంపార్టెంట్ 'యూసీసీ'పై పడ్డారు. అందరికీ ఒకే పౌరసత్వం అనేది ఇప్పుడు బీజేపీ ముందున్న అతిపెద్ద సవాల్. కులం, మతం ప్రాతిపదికన విభజించిన ఈ దేశంలో ఇదే అతిపెద్ద సవాల్ గా ఉంది. పెద్ద ఉదారవాదులంతా యూసీసీని వ్యతిరేకిస్తున్నారు. యూసీసీని అమలు చేసే అవకాశాలు మెండుగా వచ్చాయి.ప్రయోగాత్మకంగా ముందు ఉత్తరాఖండ్ లో అమలు చేయబోతున్నారు. శుక్రవారం ఫిబ్రవరి 2న ఐదుగురితో కమిటీ ప్రభుత్వానికి తన నివేదిక ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో దీన్ని ఆమోదించబోతున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 5 నుంచి 8 మధ్య అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి బిల్లు ఆమోదించనున్నారు.2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫార్మ్? సివిల్? కోడ్?) వ్యవహారం మళ్లీ ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు అనేక మంది బీజేపీ నేతలు యూసీసీ కోసం ప్రచారాలు చేస్తున్నారు. ఇండియాలో యూనిఫార్మ్? క్రిమినల్? కోడ్? ఇప్పటికే అమల్లో ఉంది. అంటే.. నేరానికి పాల్పడే వారికి మతం, సమాజం వంటి అంశాలతో సంబంధం లేకుండా శిక్షలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి కూడా ఒకరకంగా ఇలాంటిదే! కానీ చాలా క్లిష్టమైన విషయం. ప్రజల వ్యక్తిగత వ్యవహారాలైన పెళ్లి, విడాకులు, ఆస్థి పంపకాలు, దత్తత వంటి అంశాల్లో మతానికి సంబంధం లేకుండా ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావడమే యూనిఫార్మ్? సివిల్? కోడ్?.ఇండియాలో ప్రస్తుతం మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో ఒకే ఒక్క చట్టాన్ని తీసుకురావడం ఈ యూసీసీ.రాజ్యాంగాన్ని రచించిన వారు ఆర్టికల్? 44లో ఈ ఉమ్మడి పౌర స్మృతిని ప్రస్తావించారు. దేశ ప్రజల ఉమ్మడి పౌర స్మృతి కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని పేర్కొన్నారు. అయితే.. ఈ అంశంలో ఉన్న సున్నితత్వాన్ని గ్రహించిన రాజ్యాంగ రూపకర్తలు.. యూసీసీని అమలు చేసే విషయంలో ప్రభుత్వానికే స్వేచ్ఛనిచ్చారు.వాస్తవానికి ఈ యూనిఫార్మ్? సివిల్? కోడ్?పై ప్రభుత్వాలు మాట్లాడటం ఇది కొత్త విషయం ఏం కాదు. బీజేపీ కన్నా ముందే.. కేంద్రంలోని చాలా ప్రభుత్వాలు చాలాసార్లు ఈ ఉమ్మడి పౌర స్మృతిపై చర్చలు జరిపాయి. కానీ ఇప్పటివరకు యూసీసీ కార్యరూపం దాల్చలేదు. ఎందుకంటే.. యూసీసీని అమలు చేయడం చాలా కష్టమనే చెప్పుకోవాలి.ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవు భారత దేశం. ఇక్కడ చాలా వరకు అంశాలు మతాలు, ఆచార వ్యవహారాలతో ముడిపడి ఉంటాయి. హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులకు వేరువేరుగా చట్టాలు ఉన్నాయి. పెళ్లి నుంచి విడాకుల వరకు, ఆస్థి పంపకం నుంచి డబ్బు విషయం వరకు అన్నింటికీ వేరువేరు చట్టాలు ఉన్నాయి. అలాంటి భారత దేశంలో యూసీసీని అమలు చేయాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇండియాకు యూసీసీ అవసరం ఉందని, దానికి మద్దతిచే వారు చెబుతుంటారు. ఉమ్మడి పౌర స్మృతితో లింగ సమానత్వం ఏర్పడుతుందని, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు. ఇది నిజమే. ఉమ్మడి స్మృతితో సమాన హక్కులు లభిస్తాయి. మహిళలకు వ్యతిరేకంగా ఉన్న కొన్ని సున్నితమైన, వివాదాస్పదమైన అంశాలను సైతం తొలగించవచ్చు.మరోవైపు యూనిఫార్మ్? సివిల్? కోడ్?తో దేశం మొత్తం ఒక్కటవుతుందని, ఐకమత్యంతో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, ప్రజల్లో లౌకికవాదం పెంపొందుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.యూసీసీని అమలు చేయడమే అతిపెద్ద ప్రతికూల విషయం అని విమర్శలు అంటుంటారు. భిన్న మతాలు, ఆచారాలకు నిలవు అయిన ఇండియాలో యూసీసీ వంటి చట్టాల అమలు అసాధ్యమని, ఒక వేళ అమలు చేసినా.. ప్రజల మత స్వేచ్ఛపై భారీ ప్రభావం పడుతుందన్నది విమర్శకుల వాదన.మరోవైపు ఉమ్మడి పౌర స్మృతితో మైనారిటీలపై అధిక ప్రతికూల ప్రభావం పడుతుందని విమర్శలు అంటున్నారు. ఇప్పుడున్న వ్యక్తిగత చట్టాలు.. మతాల అనుగూణంగా ఉన్నాయని, వాటినే ప్రజలు అమలు చేస్తున్నారని చెబుతున్నారు. వీటి స్థానంలో యూసీసీని తీసుకొస్తే.. మైనారిటీలకు ఉన్న ప్రత్యేక హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని యూనిఫార్మ్? సివిల్? కోడ్?ను రూపొందించినా.. క్షేత్రస్థాయిలో అమలు చేయడం కష్టమని స్పష్టం చేస్తున్నారు.దేశంలోని పార్టీలు.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ యూసీసీని వాడుకోవడం దురదృష్టకరమని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. తమతమ నియోజకవర్గాల్లో ప్రజలను ప్రసన్నం చేసుకునేం దుకు, తరచుగా ఈ యూనిఫార్మ్? సివిల్? కోడ్? అంశాన్ని లేవనెత్తి, ఈ ప్రయోజనాలుంటాయి.. ఆ ప్రయోజనాలంటూాయని వారికి చెబుతున్నారని అంటున్నారు.ఇలా ప్రతిసారి రాజకీయాలు అడ్డుపడుతుం డటంతో.. ఉమ్మడి పౌర స్మృతిపై అసలైన, అవసరమైన చర్చలు తగ్గిపోతు న్నాయన్నది విశ్లేషకుల మాట. ఫలితంగా యూసీసీలోని సానుకూల, ప్రతికూల అంశాలపై చర్చలు జరగటం లేదన్నది వారి అభిప్రాయం.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఒక శాతం సెస్

### జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు




-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 05 – బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం, 1996 నను సరించి పబ్లిక్ వర్క్స్, మున్సిపాలిటీ, లోకల్ బాడీస్, ప్లాన్ అప్రూవల్ అథారిటీస్, ఎంపీడీఓ మరియు ప్రభుత్వ రంగ సంస్థలు విధిగా ఒక శాతం లేబర్ సెస్ ను డిడక్ట్ చేసి ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ బోర్డు కు జమ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్డా.కె.శ్రీనివాసులుసంబంధితఅధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్మికుల సంక్షేమ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కార్మిక కమిషనర్ ఎం. బాలు నాయక్, ఉప కార్మిక కమిషనర్ కే వెంకటేశ్వర్లు, సహాయ కార్మిక కమిషనర్ బషీరున్నిసా బేగం తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ, ఇతర నిర్మాణాలకు సంబంధించిన వ్యయంలో ఒక శాతం సెస్ ను ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను సూచించారు. అలాగే ప్రతి నెల ఒక శాతం సెస్ కు సంబంధించిన వివరాలను కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఒక శాతం సెస్ మొత్తాన్ని జమ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కార్మిక సహాయ కమిషనర్, కమిటీ సభ్యులను కలెక్టర్ సూచించారు.

## పేరుకేమో కరువు మండలాలు నిధులు సున్నా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు




పెద్దకడబూరు పిబ్రవరి 05 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని :జిల్లాలో కరువు మండలాల్లో కరువు సహాయ చర్యలు చేపట్టాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పెద్దకడబూరులోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ పోరాటాలు ఫలితంగానే 24 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం కరువు సహాయ చర్యలు చేపట్టకుండా, రైతులకు పంట నష్టపరిహారం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఆరోపించారు దీంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 20 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరువు మండలాల్లో కరువు సహాయ నిధులు వెంటనే విడుదల చేయాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దస్తగిరి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, నాయకులు నాగరాజు, తిక్కన్న, డోలు హనుమంతు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలల కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం



### మళ్లీ ఏపీలో వైఎస్ఆర్సిపినే అధికారం వైఎస్ఆర్సిపి నాయకులు బోయ అల్లయ్య

పెద్దకడబూరు పిబ్రవరి 05 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిధి లో కంబాలదిన్నె గ్రామంలో వైఎస్ ఆర్సిపి నాయకులు బోయ అల్లయ్య సోమవారం విలేకరులతో మాట్లాడు తూ బాపూజీ మహాత్మా గాంధీ కలలు కన్న స్వరాజ్యంఆంధ్రప్రదేశ్ లో జగన న్నకే సాధ్యం మంత్రాల యంలో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి కే సాధ్యం ప్రతి నిరుపేద కుటుంబాలు సంక్షేమ ఫలాలు ద్వారా ఎంతో మంది లబ్ధి పొందారు ఎంతోమంది నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఎదిగారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రపంచంలో ఎక్కడ చేయలేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేశారు ఎంతోమంది ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ లో మారిన నిరుపేద కుటుంబాలు తలరాతలు మారలేదు కానీ పేదల పెన్నిధిపెద్దన్న అవ్వతాతలకుమనవుడిగా అక్క చెల్లెమ్మలకు అన్న తమ్ముడుగా ప్రతి ఒక్కరు తలరాతను మార్చాడు జగనన్న మళ్లీ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్గాలి వీస్తుంది ఎంతమంది పొత్తులు పెట్టుకొని కలిసి వచ్చినాజగన్మోహన్రెడ్డివెంటఆరు కోట్ల ఆంధ్రులు నడుస్తున్నారు మంత్రాలయంలో రాంపురం రెడ్డి సోదరులు ఉన్నంతవరకు వాళ్ల వెంట నియోజవర్గం ప్రజలను నడుస్తున్నారు పోటీకి ఎవరొచ్చినా నాలుగోసారి ఎమ్మెల్యేగా బాలనాగరెడ్డిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం

## ఘనంగా పూజలు అందుకుంటున్న అహోబిలేశుడు


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 05 విభారె న్యూస్ :- అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలలో లో భాగంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలో పర్యటిస్తున్న ఉత్సవ పల్లకి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. అహోబిల దేవస్థానం అర్చకులు కళ్యాణ రంగన్ ఉత్సవం మూర్తులకు పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉత్సవ పల్లకి రంగరాజు వగైరా సుబ్బారావు, కరణం శీను, అహోబిలం మఠం, పాలూరి లక్ష్మీనరసయ్య, పురోహితులు వెంకటరామయ్య ,డాక్టర్ వెంకటద్రి రావు, ఈడియా రామయ్య పలువుల మీద పూజలు అందుకున్నారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బస చేశారు. ఉత్సవ పల్లకి రాక సందర్భంగా పట్టణంలో తిరుణాల వాతావరణం నెలకొని ఉంది.

## సిపిఎస్ ను మానిఫెస్టో లో చేర్చాలి.....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-ఫిబ్రవరి5 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డిఅధ్యక్షతన వోట్ ఫర్ సిపిఎస్ పై పోస్ట్కార్డ్ ఉద్యమంలోభాగంగాఅన్ని రాజకీయ పార్టీలకు మానిఫెస్టో లో చేర్చాలని డిమాండ్చేస్తూపోస్ట్ కార్డ్ లను పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బివై సుబ్బారాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డి, ఆర్థిక కార్యదర్శి సుమన్, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, లక్ష్మీ కాంత రెడ్డి,సురేష్,లీలావతమ్మ,రాధ,అ ల్లిపిర,భూ కాంతరెడ్డి, మధుసూదన్రెడ్డి,మద్దిలేటి,జయసుబ్బారాయుడు,శివన్న, ఆదినారాయణ, లక్ష్మీ ప్రభావతి,సుబ్బరామయ్య, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్ రావు,కలాం, మహేష్, అల్లిపీరా,తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకేఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 5 ఏపీలో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి నంద్యాల జిల్లా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు అన్నారు సోమవారం ఆయన ఒక సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో స్థానికంగా నివాసం ఉండే అభ్యర్థులకే అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని అలా కేటాయిస్తే ప్రజలతో సంబంధాలు ఉన్న రాజకీయ నాయకులు ఎమ్మెల్యేగా గెలుపొందితే ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తారని అలా కాకుండా వేరే ప్రాంతాలకు చెందిన వారికి ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తే వారు గెలుపొందిన తర్వాత స్థానికంగా ఉండకుండా వారి సొంత స్థలాలలో ఉండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేరని జిల్లా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ సంఘం నాయకులు వెంకట్రాముడు ఓం నారాయణ వెంకటేశ్వర్లు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని సబ్ కలెక్టర్ ను కలిసిన కౌతాళం తహశీల్దార్...



విభారె న్యూస్ ఫిబ్రవరి05 ఆదోని. .కౌతాళం నూతన తహశీల్దార్ అలెగ్జాండర్సబ్ కలెక్టర్ కార్యాలయం ఆదోనిసబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కి పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు..

## కోసిగి నూతన తాశీల్దారుగా మురళీ



కోసిగి,ఫిబ్రవరి 05 (విభారె న్యూస్) కోసిగి మండల నూతన తాశీల్దారుగా పి మురళి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు ఇందులో భాగంగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ గారికి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈయన చిత్తూరు జిల్లా నుంచి కోసిగికి బదిలీపై రావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగిలో మండలంలో రెవెన్యూ సమస్య పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆయన తెలిపారు

## జీవాలు మేపే ప్రదేశంలో స్థలాలు ఇవ్వడం ఆపాలి....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 5 డోన్ మండల పరిధిలోని వెంకటనాయిని పల్లె గ్రామము నందు కొన్ని సంవత్సరాల నుంచి మేకలకు మరియు గోరెలకు పశువుల కొరకు వదిలిపెట్టిన కొండా ప్రాంతాన్ని మినిష్టర్ మాటలు వినీ ఆ పొలంలో పట్టాలు ఇచ్చే కార్యక్రమం తాసిల్దార్ మరియు ఆర్డిఓ ప్రయత్నం చేస్తున్నారు మినిస్టర్ స్థలాలు ఇవ్వాలనుకుంటే పొలం కొని ఇవ్వాలి గాని ఇలా గ్రామ ప్రజలకు ఉపయోగపడే పొలాన్ని మూగజీవాలు మేపే ప్రదేశంలో పట్టాలు ఇచ్చే ప్రయత్నం చేయరాదు స్థలాలు పంపిణీ చేసే కార్యక్రమం అలానే చేపడితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలుగు దేశంపార్టీమండలఅధ్యక్షుడు సలింద్ర శ్రీనివాసులు యాదవ్ అన్నారు.



## మళ్లీ అధికారం మాదే ...

(మొదటి పేజీ తరువాయి....)

కొత్త దుకాణాలు తెరుస్తున్నారు. కాంగ్రెస్ ఒకే ప్రొడెక్ట్ ను మాటిమాటికీ లాంచ్ చేస్తోంది. వారసత్వ రాజకీయాలతో దేశానికి చాలా నష్టం. అమిత్ షా, రాజ్ నాథ్, నేను వారసత్వ రాజకీయాలు చేయలేదు. అన్ని నిర్ణయాలు ఒకే కుటుంబం తీసుకోవడం కుటుంబ పాలన. నేతల పిల్లలు రాజకీయాల్లోకి రావడం తప్పుకాదు. కానీ వాళ్లే పార్టీని చేతుల్లోకి తీసుకోవడం మంచిది కాదు. ఎవరు ఏం అనుకున్నా హ్యాట్రిక్ విజయం మాదేదేశాన్ని విభజించడమే విపక్షాల పని. ఇలా ఎంతకాలం ఇలా చేస్తారు?. ఎన్నాళ్లీ మైనారిటీ రాజకీయాలు? అంటూ అధీర్ రంజన్ చౌదరిను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రశ్నించారు. మేం అభివృద్ధి నినాదం చేస్తే.. కాంగ్రెస్ క్యాన్సిల్ నినాదం తలెత్తుంది. మేం ఎలాంటి అభివృద్ధి చేసినా క్యాన్సిల్ అంటున్నారు. ఇంకా ఎంత కాలం ఈ విద్వేషం మీ గుండెల్లో ఉంచుకుంటారు. పదేళ్లు విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మానడం లేదు. ఒక కుటుంబం కోసం పార్టీ పని చేస్తే దానిని కుటంబ పాలనగానే మేం భావిస్తాం. కాంగ్రెస్‌ది కుటుంబ రాజకీయం. ఒకే కటుంబం చుట్టూ తిరుగుతుం ది. వారసత్వ రాజకీయాలతో దేశానికి నష్టం. కుటుంబ పాలన వల్ల దేశం ఎంత నష్టపోయిందో.. కాంగ్రెస్ నాయకులు కూడా అంతే నష్టపోయారు. ఆ పార్టీలోని యువనాయకులను కూడా దెబ్బ తీస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కొత్త దుకాణాలు తెరుస్తున్నారు. చాలామంది కాంగ్రెస్‌ను వీడుతున్నా ఆ పార్టీ తీరు మారడం లేదు.కాంగ్రెస్ వైఖరి వల్ల దేశానికి, ప్రజాస్వామ్యానికి నష్టం. ఒకే ప్రొడక్టును కాంగ్రెస్ పదే పదే రీలాంచ్ చేస్తోంది. కాంగ్రెస్ దుకాణం ఒక్క నాయకుడి కోసమే. వాళ్ల దుకాణాలు త్వరలోనే మూతపడతాయి. కాంగ్రెస్ బద్ధకాన్ని చూస్తే జాలేస్తోంది. నత్తనడకలో ఆ పార్టీలో ఎవరూ పోటీ పడలేరు. తాను విఫలమై.. మిగతా విపక్షాలు కూడా పని చేయకుండా కాంగ్రెస్ చేస్తోంది. తోటి విపక్ష పార్టీలను కూడా ఎదగనీయడం లేదు. ప్రజలు బుద్ధి చెప్పినా విపక్షాల తీరు మారడం లేదు. విపక్షాలు చాలాకాలం ప్రజల మధ్యే ఉండాలని కోరుకుంటున్నాయి. అందుకు విపక్షాలకు నా ధన్యవాదాలు. ప్రజల ఆశీర్వాదం మాకు ఉంటుంది. కూటమి(ఇండియా) కుదుపులకు లోనైంది. విపక్షాల సంకల్పానికి నేను సలహా ఇస్తున్నా. ఎన్నికలొస్తున్నాయి.. ఇప్పుడైనా కష్టపడండ ంటూ కాంగ్రెస్‌కు ప్రధాని మోదీ చురకలంటించారాయన. 2014 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రస్తావించారు. పదేళ్ల కిందట ప్రపంచంలోని 11వ స్థానంలో మన ఆర్థిక వ్యవస్థ ఉంది. ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. ఎవరేం అనుకున్నా మా హ్యాట్రిక్ విజయం గ్యారెంటీ. ఈ మూడో టెర్మ్‌లో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతుంది. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ.. అని ప్రధాని మోదీ ప్రసంగించారు. దేశ సామర్థ్యంమీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. ఆ పార్టీని నడిపించే కుటుంబం భారతీయుల్ని చిన్నచూపు చూసింది. నెహ్రూ, ఇందిరలు దేశ ప్రజల్ని అవమానించారు. భారతీయులు కష్టపడరని ఎర్రకోట సాక్షిగా నెహ్రూ అన్నారు. యూరప్, చైనాలతో పోలిస్తే భారతీయులు అంతకష్టపడరని నెహ్రూ అన్నారు. అమెరికా, జపాన్, చైనా పౌరులతో పోలిస్తే.. భారతీయుల నైపుణ్యం తక్కువనీ నెహ్రూ అన్నారు. అలాగే భారతీయుల్లో ఆత్మన్యూనతా భావం ఎక్కువని ఎర్ర కోట సాక్షిగా ఇందిరాగాంధీ చెప్పారు.

## సుజనా చౌదరి దారెటు

(మొదటి పేజీ తరువాయి....)

ప్రభంజనంలో సైతం విజయవాడ నుంచి కేశినేని నాని, గుంటూరు నుంచి గల్లా జయదేవ్ లు టిడిపి అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం కేశినేని నాని పార్టీకి దూరమయ్యారు. వైసీపీలో చేరారు. అటు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి నిష్క్రమించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించారు. ఈ రెండు చోట్ల బలమైన అభ్యర్థులను బరిలో దించాలని టిడిపి భావిస్తోంది. అయితే ఈ రెండింటిలో ఒకచోట పోటీలోకి దిగాలని సుజనా చౌదరి భావిస్తున్నారు. అయితే అది ఎంతవరకు సాధ్యం అన్నది చూడాలి. సుజనా చౌదరిది కమ్మ సామాజిక వర్గం. గుంటూరు, కృష్ణా పార్లమెంట్ స్థానాల పరిధిలో ఆ సామాజిక వర్గం అధికం. దీంతో ఒకచోట సుజనా చౌదరిని రంగంలోకి దించితే సునాయాస విజయం దక్కుతుందని అంచనా వేస్తున్నారు. అయితే బిజెపి పొత్తుకు సమ్మతిస్తే సుజనా చౌదరికి లైన్ క్లియర్ అయినట్టే. ఎందుకంటే సుజనా చౌదరి బిజెపి కంటే.. టిడిపి నాయకత్వానికి ఇష్టుడైన నేత. పేరుకే బిజెపి పొత్తు సీటు కానీ.. సుజనా చౌదరి చంద్రబాబుకు సొంత మనిషి. అయితే బిజెపి పొత్తుకు ముందుకు రాకుంటే మాత్రం సుజనా చౌదరి టిడిపిలో చేరే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే ఆ రెండు పార్లమెంట్ స్థానాల పరిధిలో ఆశావాహులు ఎక్కువగా ఉన్నారు. ఒకరిద్దరు ఎన్నారైలు సైతం తమ ప్రయత్నాల్లో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సుజనా చౌదరికి టిడిపి టికెట్ ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే వీలైనంతవరకు బిజెపిని పొత్తు కోసం ఒప్పించేందుకు సుజనా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అప్పుడే ప్రత్యక్ష ఎన్నికల్లో ఎంపి కావాలన్నా తన కోరిక నెరవేరే అవకాశం ఉంది.

## ఉలిక్కి పడిన విశాఖ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 5 ప్రశాంతతకు మారుపేరు విశాఖ నగరం. అందుకే ఎటువంటి వారైనా అక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగరనగరం చరిత్ర మసకబారుతోంది. నేర సంస్కృతి పెరుగుతోంది. విశాఖలో శాంతిభద్రతల పరిస్థితులపై ఆందోళన వ్యక్తమవుతోంది. నేరాల సంఖ్య పెరుగుతుండడంతో సామాన్యులు సైతం బెంబేలెత్తిపోతున్నారు. ఓ మెజిస్ట్రేట్ స్థాయి అధికారి అయినా తహసిల్దారును ఇంటి ముందే చంపేయడం మునుపెన్నడు చూడలేదు. ఈ ఘటన జరిగి 24 గంటలు దాటుతున్నా నిందితులను పోలీసులు పట్టుకోలేదు. ఇప్పటికే గుర్తించాం అని మాత్రమే చెబుతున్నారు. హత్య చేసిన తర్వాత ఎయిర్ పోర్టుకు వెళ్లి ఫ్లైట్ కూడా ఎక్కారు అన్న అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. అంటే భారీ ప్రణాళికతోనే తహసీల్దారును హత్య చేశారని తెలుస్తోంది. అయితే విశాఖకు నేర సంస్కృతి పాకి కొద్ది నెలలు అవుతోంది. ఎంపీ సత్యనారాయణ కుటుంబాన్ని కిడ్నాప్ చేశారు. రెండు రోజుల పాటు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. కానీ ఈ కేసులో నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టలేదు. కనీసం ఏం జరిగిందో కూడా వివరణ ఇవ్వలేదు. ఏవేవో కట్టు కథలు చెప్పి పోలీసులు మమ అనిపించేశారు. అటు ఎంపీ సత్యనారాయణ సైతం ఇది ఇక్కడ నుంచి జరిగింది కాదని.. ఎక్కడి నుంచో.. ఎవరో జరిపించారని తేలిగ్గా తీసుకున్నారు. ఇప్పుడు తాజాగా తహసిల్దార్ హత్యలో సైతం పోలీసులు సరిగ్గా వ్యవహరించలేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీని వెనుక చాలా రకాల అనుమానాలు ఉన్నాయి. 2019కి ముందు విశాఖ నగరం ప్రశాంతంగా ఉండేది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర ప్రాంతాల నాయకుల తాకిడి పెరిగింది. రాజధాని అంశం తెరపైకి వచ్చింది.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

**ఏఐఎస్ఎఫ్ మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ బాషా డిమాండ్**





పెద్దకడబూరు ఫిబ్రవరి 05: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ మండల సమితి సమావేశంఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో మార్పులు తీసుకొస్తానని కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్నే కాషాయకరణ చేయడానికి కుట్ర పడుతుంది అన్నారు, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పాఠ్యాంశాల్లో మత భావజాలాలను ప్రేరేపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసేంతవరకు కూడా పోరాటాలకు సంసిద్ధమవుతాం అని చెప్పి ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి వైయస్సార్సీపీ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్య రంగాన్ని పూర్తిస్థాయిలో తుంగలో తొక్కుతుందన్నారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి జూనియర్ కళాశాలలో నేలకున్న సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగానికి కేంద్రం 10% రాష్ట్రం 30% నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ కి పరాహారి గోడ ఏర్పాటు చేయాలని, మండలంలో ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,పాఠశాలల్లో కళాశాలలో, సరైన వసతులు లేక చదువుతున్నటువంటి విద్యార్థులు అస్తవ్యవస్థలకు గురవుతున్నారు, మిద్దరంగాన్ని పెద్ద పీట వేస్తామని చెప్పి గొప్పలు చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీట వేయాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా :అరుణ్ ఉపాధ్యక్షులుగా :-1. రాజు. 2.హనుమంతు. 3.గౌస్. 4. సుభాన్ మండల ప్రధాన కార్యదర్శి:-యస్. షేక్షావలి ,సహాయ కార్యదర్శులు :-1.ఆనంద్. 2. మల్లి. 3. వీరుపాక్షి. 4. ప్రశాంత్ కోశాధికారి గా×యస్. మొహమ్మద్ మహిళా కన్వీనర్ గా గా×వై. మల్లేశ్వరి కో కన్వీనర్స్ గాకె. శ్వేత,బి.జి.తిరుమలమ్మ, యస్. తాయమ్మ, వై.భవాని, బి సి.అంజలి, జి. సునీత, నందిని ను గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యవర్గ సభ్యులు :-మల్లికార్జున, బడేసాబ్, శివకుమార్, శేఖర్, మహీంద్రా, నాయుడు, సిదీక్, నవాజ్ వీరితో పాటు 11మంది కార్యవర్గ సభ్యులుగా, 21 మంది ని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు:మల్లికార్జున, వీరేష్, ప్రసాద్ రెడ్డీ, వీరేంద్ర, విష్ణు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

రైతులు రాష్ట్రానికి వెన్నెముక అని.. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని.. 53.53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నా మని అన్నారు. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ ఆక్వా హబ్ ఆఫ్ ఇండియాగా పేరొందిందని గవర్నర్ నజీర్ అన్నారు. 'రూ.50.30 కోట్లతో 35 ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ఇస్తున్నాం.' అని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని గవర్నర్ తెలిపారు. 'వైఎస్సార్ ఆసరా ద్వారా 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు అందించాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ధి కలుగుతోంది. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 66.43 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం.' అని చెప్పారు. అలాగే, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని.. ఇప్పటివరకూ 74.01 శాతం పనులు పూర్తైనట్లు చెప్పారు. అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్ పూర్తి చేశామని పేర్కొన్నారు. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఐటీ, విమానయాన, పర్యాటక రంగంలో వృద్ధి సాధించామని గవర్నర్ తెలిపారు. మరో 30 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. 'ఐటీ రంగాన్ని ప్రోత్సహించేలా ఐటీ పాలసీ ప్రవేశపెట్టాం. 200 ఎడబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694 కోట్లు పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తెచ్చాం. 7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడితో చర్యలు చేపట్టాం.' అని వివరించారు. విజయవాడలో ప్రపంచం లోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని.. ఇది అభినందనీయమని గవర్నర్ అన్నారు. 18.8 ఎకరాల్లో 206 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. దీని ఏర్పాటుపై సీఎం జగన్, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నామని అన్నారు. చివరగా.. మాటలతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఒంటరి పోరుకు బీజేపీ




విజయవాడ, ఫిబ్రవరి 5 ఏపీలో టీడీపీ-జనసేన కూటమితో బీజేపీ జట్టుకడుతుందా? లేదా? గత ఐదేళ్లుగా సహకరిస్తున్న అధికార వైసీపీపై బీజేపీపై ఆలోచన ఎలా ఉంది? పొత్తుల్లో వచ్చే ఒకటి రెండు సీట్లు బీజేపీ అవసరం లేదనుకుంటుందా? పొత్తుల ద్వారా ఏపీలో బీజేపీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని భావిస్తోందా? టీడీపీ-జనసేన కూటమిపై బీజేపీ వ్యూహం ఏంటి? సార్వత్రిక ఎన్నికల్లో ఏపీపై బీజేపీ స్కెచ్ ఏంటి? ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన కూటమితో పొత్తు పెట్టుకునే అంశంపై బీజేపీ వ్యూహం మారింది. కాదు.. కాదు.. ఆలోచన మారింది. రాష్ట్ర బీజేపీలోని ఒక వర్గం కోరిక మేరకు, తెలుగుదేశం-జనసేన కూటమితో పొత్తు పెట్టుకోవాలని ఓ వారం క్రితం వరకు భావించిన బీజేపీ అగ్రనాయకత్వం తాజాగా తన మనసు మార్చుకుంది. జాతీయ స్థాయిలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమకు బాగా అనుకూలంగా కనిపిస్తున్న వాతావరణంలో, తమకు పెద్దగా ప్రాబల్యం లేని ఆంధ్రప్రదేశ్‌లో ఏదో ఒక పార్టీతో పొత్తు పెట్టుకుని, ఒకటి-రెండు లోక్‌సభ సీట్లు తెచ్చుకున్నా, పెద్దగా ఒరిగేది ఏముందని బీజేపీ నాయకత్వం ఇప్పుడు భావిస్తోంది. ఈ కొద్దిపాటి సీట్ల కోసం.. ఇప్పటిదాకా తమతో ఎంతో సఖ్యతగా ఉన్న, తమకు అన్ని రకాలుగా సహకరించిన వైఎస్ఆర్‌సీపీతో ఎందుకు తెగదెంపులు చేసుకోవాలన్న ప్రశ్న కూడా బీజేపీ నాయకత్వానికి ఎదురవుతోంది. ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకునే ఏపీ వరకు తాము బహిరంగంగా ఎవరివైపు మొగ్గ చూపకుండా ఉండటమే మంచిదన్న నిర్ణయానికి తాజాగా బీజేపీ నాయకత్వం వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బీజేపీ ఆలోచనలో వచ్చిన ఈ మార్పునకు దారితీసిన కీలక అంశాలు..ఒకటి? ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే బీజేపీ లోక్‌సభ సీట్ల కంటే రాజ్యసభ సీట్లు అవసరమే ఎక్కువ ఉంది. రెండు.. రాజ్యసభలో వైసీపీకి మొత్తం 10 నుంచి 11 సీట్లు ఉంటాయి. తెలుగుదేశం-జనసేన కూటమికి రాజ్యసభలో సీట్లు దాదాపు ఇప్పట్లో ఉండవనే చెప్పాలి. మూడు.. టీడీపీ-జనసేనతో పొత్తు పెట్టుకున్నా.. వచ్చే ఒకటి రెండు లోక్‌సభ సీట్లు పెద్దగా లెక్కలోకి రావు. ఇక నాలుగు.. తమతో పూర్తిగా సహకరిస్తున్న వైసీపీకి దూరం కావాల్సిన అవసరం ఏంటి? ఐదు.. ఎన్నికల తర్వాత, ఇరుపక్షాల్లో ఎవరికి ఎన్ని లోక్‌సభ సీట్లు వచ్చినా, అంతిమంగా ఇరుపక్షాల మద్దతు తమకే ఉంటుంది. ఇక ఆరు.. తెలుగుదేశం ? జనసేన కూటమితో పొత్తు పెట్టుకున్నా.. ఇప్పటికిప్పుడు ఏపీలో బీజేపీ సంస్థాగతంగా బలపడే అవకాశాలు తక్కువ. ఏడు.. ప్రతిపక్ష ఇండియా కూటమి కకావికలమైపోయే అవకాశం కనిపిస్తుండటంతో.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తిరుగు ఉండదు. వాస్తవానికి తెలుగుదేశం-జనసేన పార్టీతో పొత్తు కుదుర్చుకోవాలని బీజేపీలోని ఒక వర్గం గట్టి ప్రయత్నాలే చేసింది. ఒక దశలో ఈ ప్రయత్నాలు ఫలించినట్లే కన్పించాయి. జనసేన కూడా ఏపీలో బీజేపీ తమ కూటమితో కలిసి పోటీ చేయాలని గట్టిగా కోరుకుంటోంది. అయితే లాభనష్టాలు కూడికలు తీసివేతల అనంతరం రానున్న ఎన్నికల్లో ఏపీలో ఇరుపక్షాలకు సమదూరంలో ఉండటమే మంచిదనే నిర్ణయానికి బీజేపీ అగ్రనాయకత్వం వచ్చింది.

# సర్వేలతో అభ్యర్థుల్లో టెన్షన్

విజయనగరం, ఫిబ్రవరి 5 విజయనగరం జిల్లాలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న ఆశావహులకు కంటి మీద కునుకు ఉండటం లేదు. సర్వేల మీద సర్వేలు, సమీకరణాల పైన సమీకరణాలు అసలేం జరుగుతుందో తెలియక అయోమయంలో పడుతున్నారు ఇన్చార్జిలు. ఇప్పటికే జనసేన పొత్తుతో భాగంగా ఎవరికి ఎసురొస్తుందో తెలియక ఆందోళనలో ఉంటే, ఇప్పుడు సర్వేలు, ఐవిఆర్ఎస్ సర్వేలతో మరింత టెన్షన్ పడుతున్నారు నేతలు. అందులో భాగంగా ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో వస్తున్న ఐవిఆర్ఎస్ కాల్స్ సర్వే అటు ఇన్చార్జిల్లో, ఇటు ఆశావహుల్లో గుబులురేపుతుంది. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వాయిస్ తో మీ ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరైతే బాగుంటుంది అని వస్తున్న ఫోన్ కాల్స్ ఆ పార్టీలో ఒకింత అలజడి రేపాయి. దశాబ్దాలుగా నియోజకవర్గానికి పరిమితమై కార్యకర్తలతో సత్సంబంధాలు నెరుపుతున్న ప్రస్తుత ఇంచార్జిలకి సైతం ఈ సర్వే కాల్స్ దడ పుట్టిస్తున్నాయి. అందులో భాగంగా ఇటీవల జరిగిన కురుపాం, సాలూరు, విజయనగరం, నెల్లిమర్ల, ఎస్ కోట నియోజకవర్గాల్లో జరిగిన ఐవిఆర్ ఎస్ కాల్స్ సర్వే సాధారణ ఎన్నికలను తలపించేలా మారింది. కురుపాంలో జరిగిన ఐవిఆర్ ఎస్ సర్వేలో ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న తోయక జగదీశ్వరి పేరు లేకుండానే కొత్తగా మరో ఐదుగురు పేర్లతో సర్వే కాల్స్ రావటం అందరినీ ఆశ్చర్యానికి గు. దీంతో కురుపాం ఇన్చార్జి జగదీశ్వరి తన పరిస్థితి ఏంటో తెలియక అయోమయంలో ఆందోళనలో పడ్డారట. తమకే సీటు దక్కుతుందని లక్షల రూపాయల అప్పు చేసి మరీ రాజకీయాలు చేస్తే ఇలా జరుగుతుంది ఏంటి అని మధనపడ్డారట. ఇక మరో నియోజకవర్గం సాలూరు. ఇక్కడ ప్రస్తుత ఇంచార్జిగా ఉన్న గుమ్మడి సంధ్యారాణి తో పాటు నియోజకవర్గానికి సంబంధం లేని మరో మహిళ పేరును కూడా సర్వేలో జరిపారంట. ఆ కాల్స్ నియోజకవర్గంలో ఉన్న పార్టీ శ్రేణులకు, ఇతర కేడర్ కి రావడంతో చర్చకు దారి తీసిందట. సంధ్యారాణి ప్రస్తుతం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఉండటంతో పాటు 2009 నుండి నియోజకవర్గంలోనే ఉంటూ రాజకీయంగా, ఆర్థికంగా నష్టపోయి మరీ రాజకీయాలు చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు కొత్తగా మరో మహిళను తెరపైకి తీసుకురావటం, ఇద్దరిలో ఒకరికి ఓటేయాలంటూ క్యాడర్ ను ˇ అసహనానికి గురయ్యారట. ఇక చీపురుపల్లి నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఇన్చార్జిగా ఉండగా ఇక్కడ నాగార్జున తో పాటు విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పేరు కూడా ఐవీఆర్ఎస్ కాల్ సర్వే చేయడం చేసింది పార్టీ అధిష్టానం.

## బిజెపి ఆఫీస్‌లో శక్తి బంధన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 05–: భాజపా మహిళామోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు స్వాతి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం శక్తి బంధన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయ సంఘం, ఎన్జీవో సంపర్క్ అభియాన్ సభ్యులకు కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, నియోజకవర్గ భాజపా కన్వీనర్ అభిరుచి మధు. పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్. గంగాధర . బాలన్న. తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో ఆనందం



సాధువులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 05 విభారె న్యూస్ :– సమాజ సేవలో ఉన్న ఆనందం మరి ఎందులోనూ లేదని పట్టణ సీఐ రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని ఆశ్రమం వీధిలో ఉన్న సాధువులకు తిరుమల స్టూడియో అధినేత సుబ్బరాయుడు బ్రదర్స్ ఆర్థిక సహకారంతో వస్త్రదాన అనంతరం అన్నదాన చేశారు. ఈ సందర్భంగా పట్టణ సి.ఐ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదన్నారు. ముఖ్యంగా అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట సమయంలో తండ్రి జ్ఞాపకార్థం పేదలకు వస్త్ర దానం చేయడం అన్నదానం చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. తమకు ఉన్నంతలో పేదలకు అన్నా వస్త్ర దానం చేస్తున్న సుబ్బరాయుడు బ్రదర్స్ ను అండ్ చిన్న వెంకటేశ్వర్లు అభినందించడంతోపాటు వీరిని ఆదర్శంగా తీసుకొని ఇతరులు కూడా తమకు ఉన్నంతలో సమాజసేవ చేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తండ్రి పేరు మీదుగా సమాజ సేవ చేయడం వారికి తండ్రిపై ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందన్నారు. తండ్రి నాకేమిచ్చాడు తప్ప తాము సంపాదించిన దాంట్లో తండ్రి పేరు నిజంగా హర్షించదగ్గ విషయం అన్నారు.

## గోనెగండ్ల తహసీల్దార్ గా పార్వతి..



విభారె న్యూస్ ఫిబ్రవరి 05 గోనెగండ్ల..గోనెగండ్ల మండల నూతన తహసీల్దార్ గా పార్వతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆమెకి సబ్ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంఈఓ వినోద్ కుమార్ పై విచారణ చేశారు కానీ చర్యలు ఎక్కడ? :-ఆర్ యు ఎస్ ఎఫ్

విభారె న్యూస్ ఫిబ్రవరి 05 ఎమ్మిగనూరు... గోనెగండ్ల లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఆర్ యు ఎస్ ఎఫ్,జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ ఎంఈఓ వినోద్ కుమార్ అవినీతి పై డిప్యూటీ డిఇఓ, ఆధ్వర్యంలో విచారణ జరపగా ఈ విచారణలో ఎంఈఓ వినోద్ కుమార్ అవినీతికి పాల్పడినట్లు స్పష్టంగా తెలిసిన కూడా ఉన్నత విద్యాధికారులు ఎంఈఓ వినోద్ కుమార్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం తగదన్నారు. ఇవే కాకుండా ఎం ఈ ఓ వినోద్ కుమార్ గోనెగండ్ల లో ఉన్నటువంటి ఒక ఒక స్కూల్ కి ( జీనియస్ గ్లోబల్ )పెట్రోల్ బంక్ అనుకుని ఉన్న అక్రమ పర్మిషన్లు ఇచ్చి ఆ స్కూల్ మేనేజ్మెంట్ల దగ్గర సొమ్మును పుచ్చుకొని విద్యార్థుల జీవితాలను బలి చేసే విధంగా ఈయన అవినీతికి పాల్పడం జరిగింది. దీనిపై ఉన్నత విద్యాధికారులు చొరవ తీసుకొని అవినీతి చక్రవర్తి అయినా ఎంఈఓ వినోద్ కుమార్ ను సస్పెండ్ చేయాలని అలాగే దోచుకున్న సొమ్ము అంతా తిరిగి రికవరీ చేయాలీ ఈ సమస్య పైన ధర్నాలు, రాస్తరోకలు మరింతఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనాయకులు రాజ కుమార్, రాహుల్ నవీన్ కుమార్, పాల్గొన్నారు..



# కర్నూలు రేంజ్ నూతన డిఐజిగా బాధ్యతలు చేపట్టిన కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు ఐపియస్.

విభారె న్యూస్ ఫిబ్రవరి 05 కర్నూలు (జిల్లా ప్రతినిధి). శాంతిభద్రతల పరిరక్షణ లో గట్టి గా పని చేస్తాం. ప్రజలకు ఏల్లప్పుడూ అందుబాటులో ఉంటాము. శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటాం. అన్ని శాఖల సమన్వయంతో టీమ్ వర్క్ గా పని చేస్తాం. మిడియా సహాకరించాలి. బాధ్యతలు స్వీకరించిన నూతన డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిసిన... ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు. సోమవారం ఉదయం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ నూతన డిఐజి గా సిహెచ్. విజయ రావు ఐపియస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజి గా రావడం మంచి అవకాశంగా భావిస్తున్నాను. శాంతిభద్రతల పరిరక్షణ నిర్వహణకు కర్నూలు రేంజ్ పరిధిలోని 4 (కర్నూలు,నంద్యాల, కడప, అన్నమయ్య) జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఒక టీమ్ వర్క్ గా పని చేస్తాము. ప్రశాంత వాతావరణం కు అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. ప్రజలకు ఏల్లప్పుడూ అందుబాటులో ఉంటాము. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటాము. కర్నూల్ రేంజ్ పరిధిలో ఉన్న పోలీసు అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పని చేస్తాము. పోలీసు యంత్రాంగానికి మిడియా సహాకారం అందించాలన్నారు. సిహెచ్. విజయ రావు ఐపియస్ గురించి 2010 ఐపియస్ బ్యాచ్ కు చెందిన వారు. చదువు : బి ఎస్ సి, ఎం ఏ...స్వగ్రామం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమ గోదావరి జిల్లా. పనిచేసిన ప్రాంతాలు....2010 లో అప్పా హైదరాబాద్. 2012 లో వరంగల్, కమిషనర్ ఆఫ్ పోలీసు సైబరాబాద్,నల్గొండ. 2013 లో అనంతపురం, అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్. 2014 లో ఎఎస్పీ రంపచోడవరం. 2015 లో ఎఎస్పీ సిఐడి హైదరాబాద్. 2016 లో కమాండెంట్ గా విజయనగరం 5 వ బెటాలియన్ లో పని చేశారు. ఎస్పీ గా...2017 లో గుంటూరు అర్బన్,2019 లో డిప్యూటి కమిషనర్ ఆఫ్ విజయవాడ,గుంటూరు, 2020 లో ర్వేల్వే విజయవాడ , 2021 లో నెల్లూరు , 2023 లో కమాండెంట్ గా కాకినాడ 3 వ బెటాలియన్ లో పని చేశారు. కాకినాడ 3 వ బెటాలియన్ లో పని చేస్తూ ఇటీవల డిఐజిగా పదోన్నతి పొందారు. 2024 లో బదిలీ పై కర్నూలు రేంజ్ డిఐజిగా సిహెచ్. విజయ రావు ఈ రోజు పదవీ బాధ్యతలు చేపట్టారు. కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో... కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్,నంద్యాల జిల్లా ఎస్పీ.కె.రఘువీర్ రెడ్డి ఐపియస్,కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్, అన్నమయ్య జిల్లా ఎస్పీ.బి.కృష్ణారావు ఐపియస్,సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం.మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు,సిఐలు ఉన్నారు..



## గెజిట్ నోటీస్ విడుదల అయ్యాక గేట్ల వసూళ్లు ఉండవు

### మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నీసా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 05 – గెజిట్ నోటీస్ విడుదల అయ్యాక గేట్ల వసూళ్లు ఉండదని మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడారు . నంద్యాల పట్టణంలోని చిరువ్యాపారులు, గంపలపై వ్యాపారాలు చేస్తున్న వారికి మున్సిపల్ గేట్లను రద్దు చేయాలని నంద్యాల జిల్లా చిరువ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధుల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డిని అభ్యర్థించి వినతి అందజేయడం జరిగిందన్నారు . ఈ మేరకు జనవరి నెల 31వ తేది జరిగిన మున్సిపల్ సమావేశంలో గేట్లను రద్దు చేయాలని సభలో కౌన్సిల్ సభ్యులు కోరిన మీదట కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ గేట్లను రద్దు చేసేందుకు అమోదం తెలియజేయడం జరిగిందని . అయితే తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ కు సీఆర్ కాపీలను సమర్పించి గెజిట్లో పొందుపరచవలసి ఉందని, గెజిట్ నోటిస్ విడుదల అయ్యాక గేట్ల వసూలు ఉండదని మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా స్పష్టం చేశారు. . గెజిట్ నందు గేట్లను రద్దు చేస్తూ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి గేట్లు రద్దు చేయబడతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చిరువ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకుమళ్ల రహీం, సత్యనారాయణ ఉన్నారు.

## పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 05 – పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా, మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణం అపరిశుభ్రత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. దీనికి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా బకెట్ల యందు వేయాలని సూచించారు . సోమవారం రెవెన్యూ క్వార్టర్స్. విద్యానగర్ నందు శానిటేషన్ గ్యాంగ్ వర్క్ పనులను ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం పరిశీలించి పరిశుభ్రత డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు7నెలలనుంచివాటర్ సమస్యను పట్టించుకో కుండా ఉన్న వార్డు అమెనిటి సెక్రెటరీ పై చర్యలు తీసుకుం టామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో - స్పందనకు 211విజ్ఞప్తులు : జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 05 – స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. . సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ 211 విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించదగ్గ సమస్యలను ఏ మాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక తీసుకోవాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు సవివరమైన కారణాలు తెలుపుతూ ఎండార్స్మెంట్ ఇచ్చి విశదీకరించాలన్నారు. పత్రికలో వచ్చిన ప్రతికూల వార్తలు కూడా వెంటనే స్పందించి అదేరోజు సాయంత్రంలోగా రీజాయిన్డెర్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.×



## నందవరం తహసీల్దార్ గా ఓబులేసు..



విభారె న్యూస్ ఫిబ్రవరి 05 నందవరం..నందవరం మండల నూతన తహసీల్దార్గా ఓబులేసు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయనకి సబ్ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఖాసిం వలి..



విభారె న్యూస్ ఫిబ్రవరి 05 ఎమ్మిగనూరు..డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి, కర్నూలు జిల్లా ఓబీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ ఖాసీం వలి ఈరోజు విజయవాడ ఆంధ్ర రత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2024 ఎన్నికల బరిలో ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పని చేయుటకు అప్లికేషన్ ను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం అధికారికి దరఖాస్తు ఫారాన్ని ఓబిసిరాష్ట్ర చైర్మన్ ముళ్ళ వెంకట్రావు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రజలు యువత విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమని, తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదోని దేవిశెట్టి ప్రకాష్ మరియు ఇతరులు పాల్గొన్నారు..

## ఆదోని సబ్ కలెక్టర్ ను కలిసిన ఎమ్మిగనూరు నూతన తహశీల్దార్...



ఆదోని విభారె న్యూస్ ఫిబ్రవరి 05..సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కి పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా ఏమ్మిగనూరు నూతన తహశీల్దారు పి. శేష రెడ్డి కలిశారు..

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానమునకు భక్తుల విరాళం...



విభారె న్యూస్ కౌతళం ఫిబ్రవరి 05...శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం ఉరుకుంద. యం.కృష్ణతండ్రి లక్ష్మన్న ఆదోని వాస్తవ్యులు దేవస్థానమునకు 3కేజీల 240గ్రాములు వెండి గట్లు విరాళంగా ఇచ్చియున్నారు వీరికి దేవస్థానం తరపున శ్రీ స్వామి దర్శనం, తీర్థప్రసాదాలు కల్పించియున్నారు.



అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అంకిరెడ్డి గారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190